ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 15.10.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎల్‌నినో పరిస్థితులు , భవిష్యత్తు కార్యాచరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో అందుబాటులో ఉన్న మంత్రులతో చర్చిస్తున్నారు.

2. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా విత్తన రంగంలో నూతన ఆవిష్కరణలు జరగాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు.

3. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

4. రాష్ట్రంలో రానున్న ఏడు రోజులు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

---

**రేవంత్**

ఎల్‌నినో పరిస్థితులు , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో మంత్రులతో సమావేశం అవుతున్నారు. ఈరోజు అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం పలు అంశాలపై చర్చిస్తున్నారు.

డెస్క్

**గవర్నర్**

రైతుల అభ్యున్నతే లక్ష్యంగా విత్తన రంగంలో నూతన ఆవిష్కరణలు జరగాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులే వెన్నెముక అని పేర్కొన్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కండ్లకోయలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ పరిశోధనలు, నాణ్యమైన విత్తనాల అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

డెస్క్

**భట్టి విక్రమార్క**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

డెస్క్

**పొంగులేటి**

వరంగల్‌లో నిర్మాణం పూర్తయిన 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అవుట్‌పేషెంట్  సేవలు అక్టోబర్ 20న దసరా పండుగ సందర్భంగా ప్రారంభించనున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి  వెల్లడించారు.  ప్రారంభ దశలో రోజుకు దాదాపు 3వేల మంది ఔట్‌పేషెంట్లు రావచ్చని, పూర్తి ప్రారంభం తర్వాత ఈ సంఖ్య 5వేలకు చేరుకోవచ్చని మంత్రి అన్నారు.

సౌండ్ బైట్: మంత్రి పొంగులేటి

వరంగల్

**శ్రీధర్ బాబు**

చెన్నైలో జరిగిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 రోడ్‌షోలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ, తమిళనాడు పోటీదారులు కాదని , ఒకదానికొకటి పూరకాలని అన్నారు. సీఐఐ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే సమ్మిట్‌లో పాల్గొనాలని తమిళనాడు పరిశ్రమలను ఆహ్వానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు , 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యమని చెప్పారు.

డెస్క్

**కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉచితంగా వైద్య పరికరాలను పంపిణీ చేశారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ రోజు కవాడిగూడ , ముషీరాబాద్, మెట్టుగూడ ఆరోగ్య కేంద్రాలను ఆయన సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలు, ఉచిత మందుల లభ్యతపై సిబ్బందితో మాట్లాడారు. కొత్తగా అందించిన పరికరాలతో ప్రాథమిక స్థాయిలోనే మెరుగైన వైద్యం అందుతుందన్నారు.

డెస్క్

**అద్లూరి లక్ష్మణ్**

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు , ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్, బస్తీ దవాఖానాను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు , బస్తీ దవాఖాన ద్వారా స్థానికులకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు.

పీటీసీ, జగిత్యాల జిల్లా

**బాసర సరస్వతి**

బాసర సరస్వతి ఆలయంలో రేపు జరగబోయే మూల నక్షత్రం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారి అంజనీ దేవి తెలిపారు. ఆకాశవాణితో అంజనీదేవి మాట్లాడుతూ..

బైట్ ఆలయ అధికారి

పిటిసి నిర్మల్ జిల్లా

**ఏఐటియుసి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఏఐటియుసి మద్దతు తెలిపింది. ఈసందర్భంగా ఏఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ...

సౌండ్ బైట్: కడారి రాములు

పీటీసీ, రాజన్న సిరిసిల్ల

**వాతావరణం**

రాష్ట్రంలో రానున్న ఏడు రోజులు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈ రోజు ములుగు , భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

పీఎస్

**హైడ్రా**

కూకట్‌పల్లి నాలా విస్తరణకు హైడ్రా చర్యలు చేపట్టింది. ఫతేనగర్ , బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో వరద ముప్పును శాశ్వతంగా నివారించేందుకు పూడికతీతతో పాటు ఆక్రమణల తొలగింపు, నాలా విస్తరణ కీలకమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఈ రోజు సంబంధిత శాఖల అధికారులు , పారిశ్రామికవాడ ప్రతినిధులతో ఆయన సమీక్షించారు. ఫతేనగర్ వద్ద 40 మీటర్లు ఉండాల్సిన నాలా, ఆక్రమణల వల్ల కొన్నిచోట్ల 9 మీటర్లకే తగ్గిందని అధికారులు తెలిపారు.

డెస్క్

**హరీష్ రావు**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె

చేస్తున్న సిద్దిపేట జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు హరీశ్ రావు సంఘీభావం ప్రకటించారు.

పీటీసీ, సిద్దిపేట

**కలెక్టర్ స్నేహ శబరిష్**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లాలోని బొద్దుగొండ, మదనాపురం గ్రామాల్లో పర్యటించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, భూముల రీ సర్వే పనులను పరిశీలించారు.

పిటిసి మహబూబాబాద్ జిల్లా

**మంత్రి వాకిటి శ్రీహరి**

కరాటే సాధనతో ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి అండర్–19 బాలబాలికల కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు.

మహబూబ్ నగర్

**కలెక్టర్ గరీమ అగర్వాల్**

ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. ఈరోజు బద్దెనపల్లిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

PTC – కామారెడ్డి

**తెలంగాణ పబ్లిక్ స్కూల్**

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ మేరకు ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ , మేయర్ ఉమారాణితో కలిసి కోటగల్లి బాలికల పాఠశాల ప్రాంగణంలో స్థలాన్ని పరిశీలించారు.

PTC,నిజామాబాద్

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

జర్మనీలో ఆకర్షణీయమైన వేతనాలతో ఉద్యోగాలు పొందేందుకు యువత ఉచిత జర్మన్ భాషా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఐటీఐలో ఉచిత జర్మన్ భాష శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు.

PTC, నిజామాబాద్

ధ్యానం

 నేటి జీవితంలో ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలో ది పోచంపల్లి స్పిరిట్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన ధ్యాన మందిర పిరమిడ్ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

మల్లు రవి

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ ను అధికారిక నిరసన వేదికల జాబితా నుండి తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. అచ్చంపేట పట్టణంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న ఎంపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జంతర్ మంతర్ దశాబ్దాలుగా ప్రజాస్వామ్య నిరసనలకు ప్రధాన కేంద్రంగా ఉందని అన్నారు.

పీటీసీ నాగర్ కర్నూల్